#220, II Floor, Sagarview Complex, opp. GHMC, Liberty Road, Hyderabad - 500 029
Tel Fax : 040 - 4017 3982. e-mail : totalmediasolutions.hyd@gmail.com



## PRESS CLIP

INAUGURATION COTTONKING SHOW ROOM @ HYDERABAD
15$^{Th}$ Feb 2011

| Surya Telugu Daily | 16-2-2011 |
|---|---|

సూర్య
బుధవారం 16 ఫిబ్రవరి 2011 - పేజీలు 20

# కాటన్ కింగ్‌లో వరుణ్

### షోరూం ప్రారంభం.. కాటన్‌లో ప్రసిద్ధి చెందిందని కితాబు



మేజర్‌న్యూస్,సిటీబ్యూరో : రెడీమెడ్ కాటన్ దుస్తుల విక్రయాల్లో ప్రసిద్ధి చెందిన కాటన్ కింగ్ సంస్థ నగరంలోను మరో షోరూంను ప్రారంభించింది. మహారాష్ట్రకు చెందిన ఈ సంస్థకు నగరంలో ఇప్పటికే మూడు షోరూములు ఉన్నాయి. తాజాగా లిబర్టీ చౌరస్తా వద్ద మంగళవారం సినీ హీరో వరుణ్ సందేష్ షోరూమును ప్రారంభించారు. ఆయనతో పాటు కాటన్ కింగ్ అంబాసిడర్, సినీతార మిలింద్ గునాజీ తదితరులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా వరుణ్ సందేష్ మాట్లాడుతూ నాణ్యతా ప్రమాణాలు పాటిస్తే ఎలాంటి వ్యాపారమైనా రాణిస్తుందన్నారు. కాటన్ దుస్తులను విక్రయిం చడంలో కాటన్‌కింగ్ మంచి ప్రసిద్ధి చెందిందని కొనియాడారు. మహారాష్ట్రకు చెందిన ఈ సంస్థ నగరంలోను తమ షోరూములను ఏర్పాటు చేయడాన్ని ఆయన అభినందించారు. అనంతరం కాటన్‌కింగ్ సంస్థ డైరక్టర్ ప్రదీప్ మాట్లాడుతూ తమ సంస్థకు మొత్తం 36 స్టోర్స్ ఉన్నాయని చెప్పారు. వినియోగదారులు చెల్లించే ధరలకు సరైన న్యాయం చేస్తున్నామని తెలిపారు. నాణ్యతమైన దుస్తులను అందించడమే తమ ప్రధాన లక్ష్యంగా పనిచేస్తున్నామని ప్రదీప్ వివరించారు. తమ వద్ద షర్ట్స్, టి-షర్ట్స్, జీన్స్, కార్పొరేట్ క్యాజువల్స్, స్లిమ్,పార్ట్స్, ఫ్యాషన్ తదితర దుస్తులను విక్రయిస్తున్నామని చెప్పారు. అందరికీ మెచ్చేవిధంగానే తమ షోరూంలో వివిధ డిజైన్ల దుస్తులను అందుబాటులో పెట్టామని పేర్కొన్నారు. నగరంలోను తమ కాటన్ దుస్తులకు మంచి ప్రసిద్ధి వస్తుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.